





తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :82 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ సోమవారం 29 డిసెంబర్ 2025


## సుపరిపాలనకు రామరాజ్యమే


# బెంచ్ మార్క్

**-అయోధ్యలో శ్రీరాముడిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు**

**-యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాలనపై ప్రశంసలు**

**-2047 వికసిత్ భారత్ లక్ష్యంలో యూపీ, బీహార్ కూడా కీలకమన్న చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం నాడు అయోధ్యలో పర్యటించారు. శ్రీరామ జన్మభూమి క్షేత్రాన్ని సందర్శించి, బాలరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుపరిపాలనకు రామరాజ్యమే బెంచ్‌మార్క్ అని అన్నారు. మంచి పరిపాలనను ఎప్పుడూ రామరాజ్యంతోనే పోలుస్తామని పేర్కొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు, అయోధ్యలో నిర్మించిన రామమందిరం దేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్ల వివాదాల అనంతరం ఆలయం నిర్మితం కావడంతో దేశ ప్రజల కల సాకారమైందన్నారు. ఆలయ నిర్మాణంతో పాటు, ఉత్తరప్రదేశ్‌లో మంచి పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను ఆయన అభినందించారు. దేశంలోని ఇతర దేవాలయాలకు అయోధ్య రామాలయం ఒక మార్గదర్శిగా నిలవాలని ఆకాంక్షించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉత్తరప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాలు కూడా కీలక పాత్ర పోషించాలన్నారు. సాంకేతికంగా దూసుకెళుతున్న భారత్‌ను ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. తన పర్యటన అనంతరం చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "శ్రీరాముడు పాటించిన విలువలు కాలాతీతమైనవి, సుపరిపాలనకు నిరంతరం మార్గదర్శకంగా నిలుస్తాయి. అయోధ్యలో శ్రీరామ దర్శనం నాకు నూతన శక్తిని ఇచ్చింది" అని తన పోస్టులో పేర్కొన్నారు



## మేం వస్తే ఆ భూములు వెనక్కి తీసుకుంటాం: కేటీఆర్

**-తెలంగాణలో రూ.5 లక్షల కోట్ల విలువైన భూ కుంభకోణం జరుగుతోందని కేటీఆర్ ఆరోపణ**

**-9,300 ఎకరాల పారిశ్రామిక భూములను ప్రైవేటుకు కట్టబెడుతున్నారని విమర్శ**

**-ఉద్యోగాల కోసం కేటాయించిన భూములను అమ్మే హక్కు ప్రభుత్వానికి లేదన్న కేటీఆర్**

**-తాము అధికారంలోకి వస్తే ఆ భూములను వెనక్కి తీసుకుంటామని హెచ్చరిక**

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల విలువైన 9,300 ఎకరాల పారిశ్రామిక భూములను అమ్మేస్తోందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మరోసారి తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. ఈ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడుతోందని ఆయన విమర్శించారు. కర్ణాటకలోని అత్తిబెలెలో ఇన్ఫోసిస్‌కు చెందిన విలువైన భూమిని పురవంకర సంస్థకు రూ.250 కోట్లకు అమ్మడంపై కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం చేసిన ఓ ట్వీట్‌పై కేటీఆర్ స్పందించారు. రాయితీపై పొందిన భూమిని నిర్దిష్ట ప్రయోజనానికి వాడనప్పుడు, దానిని వాణిజ్య ధరకు అమ్ముకునే హక్కు ఇన్ఫోసిస్‌కు లేదని, దాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేయాలని కార్తీ చిదంబరం పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కేటీఆర్ తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. "తెలంగాణలోనూ అదే డిమాండ్ చేస్తున్నాం. ఉద్యోగాల కల్పన వంటి ప్రత్యేక ప్రయోజనాల కోసం రాయితీలపై ఇచ్చిన భూములను అమ్మి, బంధువులకు లబ్ధి చేకూర్చే హక్కు ప్రభుత్వానికి లేదు. ఆ భూములను ప్రభుత్వానికి అప్పగించి ప్రజల అవసరాలకు వాడాలి. పాఠశాలలు, ఆసుపత్రులు, పేదలకు ఇళ్లు, పార్కులు, బస్



స్టాండ్లు, పార్కింగ్ కోసం ఆ స్థలాలు అవసరం" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుంభకోణానికి తెరలేపిందని కేటీఆర్ ఆరోపించారు. మార్కెట్‌లో గజం లక్ష రూపాయలు పలికే భూమిని కేవలం రూ.4,000కే ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం చేస్తున్న ఈ 'సేల్ ఆఫర్' చూసి మోసపోవద్దని రియల్ ఎస్టేట్ డెవలపర్లను హెచ్చరించిన కేటీఆర్, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఆ భూములను వెనక్కి తీసుకుంటుందని స్పష్టం చేశారు.

## బ్యాడ్మింటన్ పసిడి విజేత సూర్య చరిష్మకు సీఎం చంద్రబాబు అభినందనలు

సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన ఆంధ్రప్రదేశ్ షట్లర్ సూర్య చరిష్మపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. సూర్య చరిష్మ సాధించిన విజయం అసాధారణమైన ఘనత అని, ఇది రాష్ట్ర క్రీడాకారిణుల ప్రతిభకు గొప్ప నిదర్శనమని ఆయన కొనియాడారు. విజయవాడలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన 87వ సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల్లో ఈ ఘనత నమోదైంది. మహిళల సింగిల్స్ విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచిన సూర్య చరిష్మ స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఇదే టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు కూడా చరిత్ర సృష్టించింది. తొలిసారిగా టీమ్ విభాగంలో రజత పతకం సాధించి సత్తా చాటింది. రాష్ట్ర క్రీడాకారులు జాతీయ




స్థాయిలో విజయాలతో వెలిగిపోతూ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తెస్తున్నారని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్య చరిష్మ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సీఎం ఆకాంక్షించారు. ఈ విజయాలు రాష్ట్ర క్రీడారంగానికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని, యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## జంతుబలి సంస్కృతి ప్రారంభించింది టీడీపీ నేతలే: పేర్ని నాని

రాష్ట్రంలో ఫ్లెక్సీల వద్ద జంతుబలులు ఇచ్చి రక్తతర్పణాలు చేసే సంస్కృతిని ప్రారంభించిందే తెలుగుదేశం పార్టీ అని వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే, వైసీపీపై తప్పుడు ప్రచారం చేస్తూ కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన మండిపడ్డారు.

జగన్ పుట్టినరోజు సందర్భంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఫ్లెక్సీల వద్ద జంతుబలి ఇచ్చారనే ఆరోపణలతో వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేయడంపై పేర్ని నాని ఆదివారం స్పందించారు. "గతంలో బాలకృష్ణ సినిమా విడుదలైనప్పుడు, చంద్రబాబు పుట్టినరోజున టీడీపీ కార్యకర్తలు జంతుబలులు ఇవ్వలేదా? అప్పుడు ఈ చట్టాలు గుర్తుకు రాలేదా?" అని ఆయన ప్రశ్నించారు. కేవలం ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేయడం రాజకీయ కక్ష సాధింపు కాదా అని నిలదీశారు.

వైసీపీ హింసను ప్రేరేపిస్తోందని, భయాందోళనలు సృష్టిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి అనిత చేసిన వ్యాఖ్యలను నాని ఖండించారు. అరెస్టయిన కార్యకర్తలను నేరస్తుల్లా రోడ్లపై ఊరేగించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

"జంతుబలి ఇవ్వడం నిజంగా చట్టవిరుద్ధమైతే, రాష్ట్రవ్యాప్తంగా గ్రామ దేవతల జాతరల్లో జరిగే బలులను కూడా ప్రభుత్వం నిషేధించగలదా? లేక ఈ చట్టం కేవలం వైసీపీకి మాత్రమే వర్తిస్తుందా?" అని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తూర్పు గోదావరి, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఇటీవల జరిగిన ఈ ఘటనలకు సంబంధించి పోలీసులు మొత్తం 14 మంది వైసీపీ కార్యకర్తలను అరెస్టు చేసిన విషయం తెలిసిందే.



## విజయ్ సంచలన ప్రకటన

# సినిమాలకు గుడ్ బై...

**-సినిమాలకు వీడ్కోలు పలుకుతున్నట్టు అధికారికంగా ప్రకటించిన విజయ్**

**-పూర్తి స్థాయి రాజకీయాలకే తన సమయం కేటాయిస్తానని వెల్లడి**

**-మలేషియాలో 'జన నాయగన్' ఆడియో వేడుకలో కీలక ప్రకటన**

**-'జన నాయగన్' తన చివరి చిత్రమని స్పష్టం చేసిన దళపతి**



తమిళ సూపర్‌స్టార్, 'దళపతి' విజయ్ తన సినీ జీవితానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పూర్తి స్థాయి రాజకీయాలపై దృష్టి పెట్టేందుకు నటన నుంచి తప్పుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఉన్న బుకిట్ జలీల్ నేషనల్ స్టేడియంలో, దాదాపు 90,000 మంది అభిమానుల మధ్య జరిగిన 'జన నాయగన్' చిత్ర ఆడియో విడుదల వేడుకలో ఆయన ఈ సంచలన ప్రకటన చేశారు.

ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, ప్రజాసేవ కోసమే తాను ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని తెలిపారు. "నా కోసం థియేటర్లలో నిలబడిన అభిమానుల కోసం, రాబోయే 30-33 ఏళ్లు నేను నిలబడతాను. ఈ విజయ్ ఫ్యాన్స్ కోసమే నేను సినిమాను వదిలేస్తున్నాను" అని ఆయన భావోద్వేగంగా ప్రసంగించారు. తన మూడు దశాబ్దాల సినీ ప్రయాణంలో అభిమానులు అండగా నిలిచారని, వారి రుణం తీర్చుకుంటానని అన్నారు. "నేను ఇసుకతో చిన్న ఇల్లు కట్టుకుందామని సినిమాలోకి వస్తే, మీరంతా నాకు ఒక రాజమహల్ ఇచ్చారు. మీ అందరికీ నా కృతజ్ఞతలు" అని విజయ్ పేర్కొన్నారు. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జన నాయగన్' తన 69వ మరియు చివరి చిత్రమని విజయ్ ఈ వేదికగా తేల్చిచెప్పారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా 2026 జనవరి 9న విడుదల కానుంది.

విజయ్ ఈ ఏడాది ఫిబ్రవరి 2న 'తమిళగ వెట్రి కళగం' (%ఎఖ%) పేరుతో రాజకీయ పార్టీని స్థాపించిన విషయం తెలిసిందే. 2026లో జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడమే లక్ష్యంగా ఆయన పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేశారు. ఈ ప్రకటనతో ఆయన పూర్తి సమయం రాజకీయ నేతగా మారనుండటం తమిళనాడు రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

## ఎయిర్ పోర్టులో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో ఆదివారం నాడు సమావేశమయ్యారు. పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన ముగించుకుని ఢిల్లీకి తిరిగి వెళుతున్న సందర్భంగా, గన్నవరం విమానాశ్రయంలో నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించుకున్నట్లు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, కేంద్రం నుంచి అందాల్సిన సహకారం వంటి విషయాలు వారి మధ్య ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. సుమారు కొద్దిసేపు సాగిన ఈ భేటీలో పలువురు రాష్ట్ర మంత్రులు కూడా పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు.. కృష్ణా జిల్లా పెద్దఅవుటపల్లిలోని మాజీ ఎంపీ కంభంపాటి రామ్మోహన్ రావు నివాసానికి వెళ్లారు. ఇటీవల కంభంపాటి మాతృమూర్తి వెంకటనరసమ్మ మరణించిన నేపథ్యంలో, రామ్మోహన్ రావును, ఆయన కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించారు. ఈ సందర్భంగా వెంకటనరసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# జెసిబితో విచ్చలవిడిగా ఇసుక మాఫియా

## -రవాణా చేతులెత్తేసిన అధికారులు

అక్షర విజేత, గంపలగూడెం

ఇసుక ఫ్రీ పేరుతో అక్రమాలు సృష్టిస్తున్న ఇసుక మాఫియాను పూర్తిగా వదిలేసింది అధికార గణం ఇసుక వివిధ అవసరాలకు వాడుకోవడం తప్పు కాదు, కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రవాణా చేయాల్సి ఉంటుంది. ఇంకో అడుగు ముందుకు వేస్తే.. గంపలగూడెం సమీపాన ఉన్న కట్టలేరులో ఇసుక తరలించేందుకు ఎటువంటి అనుమతులు లేవని చెబుతున్నారు కానీ ప్రభుత్వం పెట్టిన ఆ పేరుతో అధికారులకు సులభతరంగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు.

కూలీలచే ఇసుకను తోడితే ఒక పద్ధతిలో ఉంటుంది కనుకభూగర్భ జలాలకు అంతరాయంఉండదని నిపుణులుచెబుతున్నారు కానీ గంపలగూడెంలో నేరుగా జెసిబి తోనే ట్రాక్టర్లకు లోడ్ చేసి, విచ్చలవిడిగా రవాణా చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి సెలవు దినం మీ ఇష్టం: సెలవు వస్తే చాలు అధికారులకు ఇటు ఇసుకసురులకు పండగే పండుగ. కూలీలచే తరలిస్తే, ఎంత మాత్రం చేస్తాం,



అదే యంత్రాలతో చేస్తే రోజుల్లో చేసే పని గంటల్లోనే పూర్తవుతుంది దీని ద్వారా అనుకున్నంత లాభం వచ్చేస్తుంది అన్న చందంగా అటు అధికారులు, ఇటు మాఫియా అక్రమానికి తరలిపారు ఆదివారం ఉదయం నుండి కట్టలేరు కు చెందిన వివిధ రహదారుల ద్వారా అడ్డగోలుగా జెసిబి లతో ట్రాక్టర్లకు లోడ్ చేసి, తరలిస్తున్న వైనం వాయువేగంతో స్పీడు: ట్రాక్టర్లు వాయువేగంతో ప్రయాణిస్తుండటంతో ప్రజలు గుండెలు పిడికెడతో పట్టుకుంటున్నారు చెక్ పోస్ట్ లు లేవు: గతంలో తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేకించి, చెక్పోస్టులు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాకు కొంత అడ్డుకట్ట వేసింది ప్రభుత్వం కానీ నేడు ఎక్కడకక్కడ చెక్పోస్టులను ఎత్తివేయడంతో ఎక్కడికైనా తరలించొచ్చు అన్న దమ్ము ఇసుకసురులకు వచ్చిందని ప్రజలు చెబుతున్నారు గతంలో ఇసుక తరలించకుండా పోలీస్, రెవెన్యూ మరియు డెవలప్మెంట్ అధికారుల సమన్వయ కమిటీ ఉండడం, ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించడంతో కొంత స్పీడు తగ్గేది కానీ నేడు అటువంటివి ఏమి లేకపోవడంతో అడ్డు అదుపు లేకుండా ఈ అక్రమ ఇసుక తరలింపు కొనసాగుతుంది. ఇంత జరుగుతున్న పరిశీలన చేసి, నియంత్రించాల్సిన అధికారులు చేతులెత్తేసారని విమర్శలు ఉన్నాయి.



# “గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట”

చిలకలూరిపేట అక్షర విజేత

శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్సులు “గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట” కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు ఉదయం 6-30 గంటల నుంచి 8-30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 28వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మస్తాన్ వలి,యూనిట్ ఇంచార్జి కరీముల్లా,వార్డ్ అధ్యక్ష,కార్యదర్సులు,బూత్ కన్వీనర్లు,

8వ క్లస్టర్ ఇంచార్జి ముల్లా కరీముల్లా,9వ కో క్లస్టర్ వహబ్, పట్టణ కమిటీ కార్యదర్శి ముస్తఫా, అజహారుద్దీన్, శ్రీకాంత్,అబ్దుల్లా,ఉమర్,బడే మియా,క్లస్టర్ ఇంచార్జ్ షేక్ మస్తాన్ వలి కో క్లస్టర్ నందం చంద్ర, యూనిట్ ఇంచార్జ్ షేక్ కరీముల్లా, వార్డు ప్రధాన కార్యదర్శి తలమాల విజయ్, బూత్ కన్వీనర్ తాడిమల్ల సుందరయ్య, బూత్ కన్వీనర్ పటాన్ ఇమ్రాన్ ఖాన్, నూతలపాటి రాంబాబు మాజీ కౌన్సిలర్, వార్డు ఉపాధ్యక్షులు అనంతవరం శ్రీను,తలమాల బుజ్జి, పునుగుబాటి యాకోబు, షేక్ కరిముల్లా, కోడూరి శ్రీనివాసరావు,తలమాల నాగరాజు, షేక్ చిత్రిక బాబు తదితరులు పాల్గొన్నారు

# పొందూరు ఖాదీని విశ్వవ్యాప్తం చేద్దాం

### -కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**- జిఐ ట్యాగ్ మంజూరుకు కృషి చెందినందుకు రామ్మోహన్ నాయుడును సన్మానించిన ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం సభ్యులు,**

**పొందూరు ఖాదీ నేతన్నలు. -మాకో భరోసా ఇచ్చారంటూ కితాబు.**

**అందరం కలసి పొందూరు ఖాదీని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చిన రామ్మోహన్ నాయుడు.**

అక్షర విజేత, శ్రీకాకుళం ప్రతినిధి

ప్రపంచ ఖ్యాతిని ఆర్జించిన పొందూరు ఖాదీని మళ్ళీ ప్రాచుర్యంలోకి తీసుకురావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు శ్రీకాకుళం లోని తన క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం సభ్యులు, స్థానిక టీడీపీ నేతలు, పొందూరు ఖాదీ కార్మికులు మర్యాదపూర్వకంగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో భేటీ అయ్యారు. తమ ఖాదీలో నకిలీల బెడద అరికట్టే విధంగా, పొందూరు ఖాదీకి విలువ పెంచే విధంగా జి. ఐ ట్యాగ్ మంజూరుకు కృషి



చెందినందుకు ధన్యవాదాలు తెలిపారు. దశాబ్దాల తమ కష్టాన్ని తొలగించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ.. ఇదే తోడ్పాటు భవిష్యత్ లో కూడా అందివ్వాలని కోరారు. దీనిపై రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. నేతన్నల తోడ్పాటుతో మళ్ళీ పొందూరు ఖాదీని విశ్వవ్యాప్తం చేద్దామని, జి. ఐ ట్యాగ్ తో పూర్వ వైభవం సాధించడం సులభం అని అన్నారు. పొందూరు ఖద్దరు అంటే గౌరవం అని.. ఆ గౌరవాన్ని కాపాడుతున్న నేతన్నలకు కూటమి సర్కారు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పొందూరు పట్టణ అధ్యక్షుడు శ్రీరంగ నాయకులు టిడిపి నేత దండా రవికుమార్, ఆంధ్ర ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం అధ్యక్షులు గొంటుకు కామేశ్వర ప్రసాద్, కార్యదర్శి దండా వెంకటరమణ, ఉపాధ్యక్షులు కొండల రావు, కార్యవర్గ సభ్యులు, ఖాదీ కార్మికులు పాల్గొన్నారు.

# వాహన తనికిలో బైక్ సీట్ అమరిక తేడాను గమనించి గంజాయి తరలిస్తున్న వ్యక్తులనుఅదుపులో కి తీసుకున్న ఎస్ ఐ వి. క్రాంతి కుమార్ సిబ్బంది





అక్షర విజేత జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం సరిహద్దు ప్రాంతంలో ఆదివారం ఉదయం పోలీసులు భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా వెళ్తున్న ఇద్దరిని ఆపి తనిఖీ చేశారు. బైక్ సీటు కింద గంజాయి ప్యాకెట్లు దాచినట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు.

పోలీసుల విచారణలో నిందితులు ఒడిశా బోర్డర్ పరిసర ప్రాంతాల నుంచి గంజాయిని కొనుగోలు చేసి, కామారెడ్డి వైపు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది. తూకం వేయగా మొత్తం 10.750 కిలోల గంజాయి ఉండగా, ప్యాకింగ్ అనంతరం 10.150 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ద్విచక్ర వాహనాన్ని కూడా పోలీసులు సీజ్ చేశారు.ఈ ఘటనలో రాజ్‌పుత్ కమల్ సింగ్ (67), ఆకుల వంశీకృష్ణ (29)లను నిందితులుగా గుర్తించారు. వీరిపై డిపిఎస్ చట్టం%-%1985 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. గంజాయి సరఫరా వెనుక ఉన్న ముఠా, ఇతరుల పాత్రపై విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించిన పోలవరం ఎస్‌డీపీవో ఎం. వెంకటేశ్వరరావు, సీఐ బి. వెంకటేశ్వరరావు, క్రాంతికుమార్‌తో పాటు సిబ్బందిని ఏలూరు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు ఇలాంటి చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు

# సృజనాత్మకతలను ప్రోత్సహిస్తున్న ప్రధాని మోడీ

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మన్ కి బాత్(మనసులోని మాట) ద్వారా దేశం మారుమూలల్లో ఉన్న కళా సాంస్కృతిక, క్రీడా,శాస్త్ర సాంకేతిక రంగాల్లో సేవలందిస్తున్న వారిని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ బాధ్యులు ఈతకోట భీమశంకరరావు( తాతాజీ) కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కి బాత్ 129 వ ప్రసార కార్యక్రమం ఆదివారం ఉదయం అయన నివాసంలో నిర్వహించారు. 129 నెలలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోనే వివిధ మారుమూల ప్రాంతాల లలో వివిధ రంగాల్లో కృషి చేస్తున్న కళా సాంస్కృతిక పారిశ్రామిక వ్యవసాయ శాస్త్ర సాంకేతిక రంగాల వారిని ఈ కార్యక్రమాల ద్వారా స్పృశించి వారికి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు. వారి వృత్తి వ్యాపార పారిశ్రామిక ఉత్పత్తులను నలుమూల అందేలా చర్యలు తీసుకుంటున్నారు అన్నారు. తద్వారా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, వారి ఉత్పత్తులకు గుర్తింపు లభిస్తుంది అన్నారు. విద్యార్థులు యువత తో పాటు అందరూ ఈ కార్యక్రమాన్ని ప్రతినెల వీక్షించి విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఓ బి సి మోర్చ కాకినాడ జోనల్ ఇన్చార్జి అయిన బాలకృష్ణ మాట్లాడుతూ మన్ కి బాత్ కార్యక్రమం వేదికగా దేశంలోని మారుమూల ప్రాంతాలలో సైతం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న సామాజిక కార్యకర్తలు, కళా సాంస్కృతిక, వ్యవసాయ,పారిశ్రామిక శాస్త్ర సాంకేతిక రంగాల వారిని గుర్తించి వారి వివరాలను సేకరించి వారి ప్రతిభను వెలికి తీసి చేయూతనిస్తున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. ప్రతి నెల ఆఖరి ఆదివారం ప్రసారమయ్యే ప్రధాని నరేంద్ర మోడీ మాన్ కి బాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వీక్షించాలని కోరారు. సృజనాత్మకత, వివిధ రంగాల్లో ప్రతిభ పాటు వాళ్ళు కలిగిన వారికి గుర్తింపునిచ్చి పద్మశ్రీ అవార్డులను సైతం ఇచ్చి గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ ఎక్కడో మార్మూలో ఉన్న ప్రతిభ సృజనాత్మకత కలిగిన వివిధ రంగాల వారికి ఈ కార్యక్రమం ద్వారా మంచి గుర్తింపు ప్రోత్సాహం ప్రభుత్వ సహకారం లభిస్తున్నాయని కొనియాడారు. ప్రజలకు తెలియని అనేక విషయాలు ఈ కార్యక్రమాల ద్వారా తెలుస్తున్నాయన్నారు. తాడేపల్లిగూడెం 21వ వార్డు 116, 121, 122 పోలింగ్ బూత్ లకు సంబంధించి మన్ కి బాత్ ప్రసారం మహా గాంధీ శక్తి కేంద్రంలో జరిగింది బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఈతకోటి తాతాజీ గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ నరసాపురం జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలు మారుమూలకొండ ప్రాంతాల్లో సైతం మంచి ప్రతిభ పాట వాలు కలిగిన కళాకారులు సామాజిక కార్యకర్తలు, చేతివృత్తులు, కళాకృతులు తయారు చేసే వారిని గుర్తించి వారికి ప్రోత్సాహం అందించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదన్నారు. వారి ఉత్పత్తులు దేశంలోనే కాకుండా విదేశాల్లో మార్కెటింగ్ జరిగేలా సహకారం లభిస్తుందన్నారు. బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా మాట్లాడుతూ యూదా ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ తో పాటు పలు ఔషధాలను మందుల దుకాణాల్లో తెచ్చుకుని యథేచ్ఛగా వాడటం ప్రమాదకరమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ విషయాన్నిమన్ కి బాత్ లో ప్రస్తావించిన సంగతిని గుర్తు చేశారు. తప్పనిసరిగా వైద్యుల సలహాతోనే ఆరోగ్య సమస్యలకు మందులను వినియోగించాలని సూచించారు. దేశం మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులను ప్రధాని మన్ కి బాత్ ద్వారా గుర్తించి






వారికి ప్రోత్సాహాన్ని చేయూతను అందిస్తున్నారని ప్రశంసించారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని వీక్షించి దేశంలో జరుగుతున్న విషయాలను ప్రతిభావంతులకు క్రీడాకారులకు కళాకారులకువ్యవసాయ దారులకు పారిశ్రామిక వేత్తలకు కు లభిస్తున్న ప్రాధాన్యత ప్రోత్సాహకాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లిఓబిసి మోర్చా జోనల్ ఇన్చార్జి అయినం బాలకృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, ఆత్మ నిర్భర భారత్ జిల్లా కో కన్వీనర్ రామగాని సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, బూత్ ఇన్‌చార్జ్ సీతాళం విజయకుమార్, మహిళా మోర్చా నాయకురాలు మండలం ప్రధాన కార్యదర్శి ఆరాధ్యుల అంజి పాల్గొన్నారు.



# వాహన తనిఖీలు చేసిన నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వరరావు

నాదెండ్ల అక్షర విజేత



పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం రూరల్ మండలం గణపవరం చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించిన నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వరరావు వాహనదారులకు పలు సూచనలు చేస్తున్న నాదెండ్ల ఎస్ఐ వెంకటేశ్వరరావు హెల్మెట్ లేని వారికి, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపుతున్న వారికి, వాహనాలకి బండి నెంబర్ లేకపోయినా, చిన్న పిల్లలకి వాహనాలు ఇచ్చిన వారికి వాహన తనిఖీలు నిర్వహించి వాహనదారులకు తగు సూచనలు తెలియజేస్తున్న నాదెండ్ల ఎస్సై వెంకటేశ్వరరావు

# పైబోయిన రఘుకు మాతృవియోగం

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:

తాడేపల్లిగూడెం జనసేన సీనియర్ నాయకులు, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ నాయకులు పైబోయిన రఘుకు మాతృవియోగం. పైబోయిన హనుమంతురావు తులసమ్మ దంపతులు ప్రజలకు సుపరిచితులు. హనుమంతరావు చాలా కాలం కిందట కాలం చేశారు. ఆయన శ్రీమతి పైబోయిన తులసమ్మ అనారోగ్యము వృద్ధాప్యంతో శనివారం రాత్రి ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కాలం చేశారు. తులసమ్మకు ఇద్దరు కుమారులు , నలుగురు కుమార్తెలు. పెద్ద కుమారుడు పైబోయిన రఘు మోడరన్ కేఫ్ నిర్వహించారు. వాణిజ్య రంగంలో స్థిరపడిన రఘు జనసేన క్రియాశీలక జిల్లా నాయకుడిగా పని చేశారు. తులసమ్మ రెండవ కుమారుడు పైబోయిన రమేష్ నాలుగు సంవత్సరాల కిందట కరోనాతో కాలం చేశారు. రమేష్ భార్య పైబోయిన వైదేహి మున్సిపల్ కౌన్సిలర్ గా పని చేశారు. తులసమ్మ మృతి పట్ల పలువురు సంతాపాన్ని వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ , ఇంకా కూటమి నాయకులు , హోటల్ అసోసియేషన్ నాయకులు తులసమ్మ మృతి పట్ల సంతాపాన్ని తెలిపారు.



# రైతుల ప్రయోజనాలే నూతన పాలకవర్గం పరమావధి కావాలి : ప్రత్తిపాటి

**- గుంటూరు మిర్చి యార్డ్ నూతన ఛైర్మన్ కు మాజీమంత్రి ప్రత్తిపాటి సూచన.**
**-ఎమ్మెల్యేతో మర్యాదపూర్వకంగా సమావేశమైన కుర్రా అప్పారావు.**
**- తొలిసారి చిలకలూరిపేట ప్రాంతానికి యార్డ్ ఛైర్మన్ కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు, ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ప్రత్తిపాటి, కుర్రా.**

చిలకలూరిపేటఅక్షర విజేత
రాష్ట్ర మిర్చి రైతుల ప్రయోజనాలు, క్రయవిక్రయాల్లో వారు ఎదుర్కొనే సమస్యల పరిష్కారమే ప్రధానాంశంగా గుంటూరు మిర్చియార్డ్ నూతన కార్యవర్గం నిబద్ధతతో పనిచేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మిర్చి క్రయవిక్రయాల్లో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కూటమిప్రభుత్వానికి రైతాంగంలో మంచిపేరు వచ్చేలా పనిచేయాలని ప్రత్తిపాటి నూతన ఛైర్మన్ కు సూచించారు. గుంటూరు మిర్చియార్డ్ నూతన ఛైర్మన్ గా నియమితులైన కుర్రా అప్పారావు శనివారం మాజీమంత్రి ప్రత్తిపాటిని కలిసి, మర్యాదపూర్వకంగా ఆయనతో సమావేశమయ్యారు. స్థానిక క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన అప్పారావును సన్మానించి, అభినందించిన ప్రత్తిపాటి, రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా యార్డ్ కార్యకలాపాలు కొనసాగించాలని సూచించారు.

గత ప్రభుత్వంలో రైతులు యార్డుకు వెళ్లడానికే భయపడ్డారు..

గత ప్రభుత్వంలో ఎన్నో అవకతవకలు, అవినీతి వ్యవహారాలకు కేంద్ర బిందువుగా మారిన మిర్చియార్డుకు వెళ్లడానికే రైతులు భయపడ్డారని, తమ పంటఉత్పత్తుల్ని అమ్ముకోవడానికి కూడా కమీషన్లు చెల్లించాల్సిన దుస్థితి ఎదుర్కొన్నారని ప్రత్తిపాటి ఆవేదన





వ్యక్తం చేశారు. పాదర్శక, ప్రజారంజక పాలన సాగిస్తున్న కూటమిప్రభుత్వంలో ఎలాంటి మోసాలు, సమస్యలు లేకుండా రైతుల్లో చెరగని ముద్రపడేలా నూతన పాలకవర్గం తమ పనితీరుతో మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని ప్రత్తిపాటి సూచించారు ప్రతి రైతూ గర్వంగా ఇది మా యార్డ్.. మా ప్రభుత్వం అనుకునేలా నూతన పాలకవర్గం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలని, అన్నదాత ప్రయోజనాలే పరమావధిగా కొత్త పాలక వర్గం వినూత్నసంస్కరణలు చేపట్టాలని సూచించారు. గతంలో మన్నవ సుబ్బారావు హయాంలో రైతులకు ఉపయోగపడేలా, కొన్ని మంచి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కూటమిప్రభుత్వ ఆశీస్సులతో ఆసియాలోనే అతిపెద్దదైన గుంటూరు మిర్చియార్డ్ నూతన ఛైర్మన్ గా



వివాదరహితుడు, రైతుపక్షపాతి అయిన కుర్రా అప్పారావు నియామకానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లకు, ఉమ్మడి గుంటూరు జిల్లా కూటమి నాయకత్వానికి ఈ సందర్భంగా ప్రత్తిపాటి, కుర్రా అప్పారావు కృతజ్ఞతలు తెలియచేశారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు , జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, కొండ్రుగుంటూ శ్రీను, గంగా శ్రీనివాసరావు, శివరామకృష్ణ, పిల్లి కోటేశ్వరరావు , టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం బలం.. ధైర్యం.. తరగని ఆస్తి కార్యకర్తలే : ప్రత్తిపాటి

**- కూటమిప్రభుత్వ పాలన ప్రజలకు, రాష్టానికి శ్రీరామరక్ష అయితే.. అభివృద్ధి, సంక్షేమానికి అడ్డుపడే రాక్షసమూకకు రామబాణమని చాటి చెప్పండి.**
**- కష్టసుఖాల్లో అండగా నిలిచే అధినాయకత్వం ఉన్నంతకాలం కార్యకర్తలకు భయం లేదు.**
**- ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి, వారితో ఉల్లాసంగా గడిపిన ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట అక్షర విజేత
తెలుగుదేశంపార్టీ బలం.. ధైర్యం.. తరిగిపోని ఆస్తి కార్యకర్తలేనని, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధత, విధేయతలకు వారు ప్రతిరూపాలని, వారి తెగువ, పనితీరే కష్టకాలంలో పార్టీని ప్రజలకు చేరువ చేసింద ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.ఆదివారం చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలతో సమావేశమైన ప్రత్తిపాటి.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయడంలో మంచి పనితీరు కనబరిచిన 40 మంది పసుపు సైనికులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి అభినందించారు.

కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ..
కూటమి ప్రభుత్వ సుపరిపాలన.. ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామరక్ష వంటిదని, అలానే పరిస్థితుల్ని బట్టి.. ప్రజల్ని వేధిస్తూ, రాష్ట్ర అభివృద్ధి, జనసంక్షేమాన్ని అడ్డుకునే రాక్షసమూకను తుదముట్టించే రామబాణం కూడా అవుతుందన్నారు.

**పార్టీ బలం.. బలహీనత రెండూ కార్యకర్తలే**

యువనేత, పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి లోకేశ్ కార్యకర్తలకు అన్నివేళలా అండగా నిలుస్తున్నారని, పార్టీ నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించే ఒకరిద్దరిపై కాస్త కరుకుదనంగా వ్యవహరించినా, ఆయన అందరికి న్యాయమే చేస్తాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీ అధినేత.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం ఏపీని తప్పకుండా ప్రపంచం గర్వించేస్థాయిలో నిలుపుతుందని, అప్పుడు ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి మరీ గర్వపడొచ్చన్నారు. తెలుగుదేశం బలం.. బలహీనత రెండూ కార్యకర్తలే



అన్న ప్రతిపాటి.. వారు నిరాశగా, నిరాసక్తితో ఉండటం ప్రజలకు మంచిది కాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలకులు దౌర్జన్యాలు, దుర్మార్గాలను ఎదిరించి ప్రజల పక్షాన నిలిచిన కార్యకర్తలు.. అధికారంలోకి వచ్చాక కొంత అసంతృప్తికి గురై అలకబూనారని, అండగా నిలిచే అధినాయకత్వం ఉన్నంతకాలం, ఎవరూ నిరుత్సాహపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. 4 దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ ఆటుపోట్లు.. ఒడిదుడుకులు.. కుట్రలుకుతంత్రాలు.. గెలుపోటముల్ని తట్టుకొని నిలబడటానికి కారణం కార్యకర్తల పనితీరేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**పేరుపేరునా అభినందన.. అందరితో ఫోటోలు..**

సూపర్ -6 సహా ఏడాదిలో మన మంచి ప్రభుత్వం అమలుచేసిన, చేయని హామీల్ని ప్రజలకు చేరువ చేశారని, సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ప్రజలకు చేరువైన విధానం మున్ముందూ కొనసాగాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన ప్రతి




ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలిపిన ప్రత్తిపాటి.. అందరితో విడివిడిగా ఫోటోలు దిగి, వారి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రంగా ఆశయాలు సాధిద్దాం- ఎమ్మెల్యే బొలిశెట్టి

తాడేపల్లిగూడెం, (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పేద ప్రజలకు అండగా నిలిచిన ఆదర్శ నేత వంగవీటి మోహన రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్వర్గీయ వంగవీటి మోహన రంగ 37 వర్ధంతి సందర్భంగా స్థానిక గొల్లగూడెం, పోలీస్ ఐలాండ్ సెంటర్ల లో ఉన్న వంగవీటి మోహన రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన వద్దకు ఏదైనా సహాయం కోసం వచ్చిన వారి కులం,మతం, ప్రాంతం ఏమీ చూడకుండా తక్షణమే వారి సమస్యలను పరిష్కరించి పేద ప్రజలకు పెన్నిధిగా నిలిచారని అన్నారు. రాజకీయ నాయకులకు ఆదర్శవంతమైన నేతగా వంగవీటి మోహన రంగా సుస్థిర స్థానం సంపాదించార న్నారు.



నిరంతరం బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం కృషి చేస్తూ వారి కోసం పోరాడుతూ ప్రాణాలు అర్పించిన మహానాయకుడు మోహన్ రంగ అని అన్నారు. రంగా చూపిన మార్గం అనుసరిస్తూ ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇంచార్జి ఈతకోట తాతాజీ, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, జన సైనికులు మాకా శ్రీనివాస్, పుల్లా బాబి, మెరుగు రాజు గోపాల్,పాలూరి వెంకటేశ్వరరావు, పై బోయిన వెంకటరామయ్య, రామ లక్ష్మణ్, ఎగ్గిన నాగబాబు బొడ్డు సాయి బాబా, వంగవీటి మోహన్ రంగా అభిమానులు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయండి

## -అధికారులకు ఎమ్మెల్యే బొలిశెట్టి ఆదేశం



తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: పట్టణంలో పలు ప్రాంతాలలో అద్వానంగా ఉన్న రహదారుల పునర్నిర్మాణ పనులు ఒకలాగా మొండి పెడితే వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. పట్టణ పరిధిలో ఉన్న రహదారులను పొంద రోడ్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఎఫ్ సి ఐ కాలనీ రోడ్ నెంబర్ 6 ఎదురుగా ఉన్న బాబుకి పంది రోడ్డు నుంచి బ్రాందీ షాప్ మీదుగ హిందూ స్మశాన వాటిక నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే రహదారిని, సచ్చితే నగర్ చెత్త రోడ్ లో పంపులు చెరువు సమీపంలో ఉన్న అపార్ట్మెంట్ వెళ్లే రహదారి తో పాటు మరికొన్ని రహదారులను ఆయన పరిశీలించారు. వీటిని పునర్మించేందుకు తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆయన కోరారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి అధికారులు నాయకులతో చర్చించారు. ఈ అభివృద్ధి పనులు పూర్తికావడానికి సుమారు రెండు కోట్ల రూపాయల నిధులు అవసరం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని కోరతానని ఎమ్మెల్యే చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, కోటమ నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, పై బోయిన రఘు, తోట రాజా, పైబోయిన వెంకటరామయ్య, పిడుగు రామ్మోహన్, రామ్ లక్ష్మణ్, అడ్డగర్ల సురేష్, నల్లగంచి రాంబాబు, గుండుమోగుల సురేష్, ఎన్ని సత్యనారాయణ పాల్గొన్నారు.



# పెండింగ్ క్లైయిమ్‌లు పరిష్కరిస్తా

## -కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి

తాడేపల్లిగూడెం (అక్షర విజేత) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
భవననిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిములను త్వరలో పరిష్కరిస్తామని బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) హామీ ఇచ్చారు. సంక్రాంతికి భవననిర్మాణ కార్మికులకు శుభవార్త చెబుతామని వలవల బాబ్జీ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మికసంఘం ఎఐటియుసి నాయకులు బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) ను ఆయన కార్యాలయంలో కలిసి పెండింగు క్లెయిములను పరిష్కారం చేయాలని కోరుతూ ఒక వినతిపత్రాన్ని అందచేశారు. రాష్ట్రవ్యాప్తంగా వెల్ఫేర్ బోర్డులో గత ఐదేళ్లుగా దాదాపు 46 వేల క్లెయిములు పెండింగులో ఉన్నాయని, వాటిని పరిష్కరిస్తామని ఎన్నికల ముందు కూటమి నాయకులు హామీ ఇచ్చారని యూనియన్ నాయకులు గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఇచ్చిన హామీ ఇంకా అమలు కాకపోవడంతో కార్మికులు ఆవేదన చెందుతున్నారని వారు తెలిపారు. ఈ విషయమై తమ సంఘం తరపున మంత్రులకు, అధికారులకు ఎన్నో వినతిపత్రాలు అందచేశామని గుర్తు చేశారు. వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ గా నియమితులు అయ్యాక వలవల బాబ్జీ పెండింగు క్లెయిముల పరిష్కారం కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమని కూడా వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా క్లెయిముల సొమ్మును వెంటనే విడుదల చేసేటట్లు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

యూనియన్ నాయకుల వినతికి వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జీ) సానుకూలంగా స్పందించారు. తానూ, కార్మికమంత్రి వాసంశెట్టి సుభాష్ పెండింగు క్లెయిముల సమస్య పరిష్కారం కోసం చేస్తున్న కృషి కొలిక్కి వచ్చిందని, జనవరి మొదటివారంలో మరోసారి ఉన్నతాధికారులతో సమావేశం కానున్నామని , దాంతో సమస్య కొలిక్కి రానున్నదని, సంక్రాంతికి భవననిర్మాణ కార్మికులకు శుభవార్త చెబుతామని వలవల మల్లికార్జునరావు ( బాబ్జీ) వివరించారు. వెల్ఫేర్ బోర్డు ఛైర్మన్ ను కలిసిన వారిలో పశ్చిమగోదావరి జిల్లా భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు, ప్రధానకార్యదర్శి
పోలిరాతి ఆదినారాయణ,
ఆర్గనైజింగ్ కార్యదర్శి మైలవరపు శ్రీరాం బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వడ్డాది రామకృష్ణ,
అత్తిలి భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు సంకు పోతురాజు , కార్యదర్శి పువ్వల శ్రీనివాస్, నరసాపురం భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు పోతురాజు రామకృష్ణ, వీరవాసరం భవన నిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు బండి శ్రీను , కార్యదర్శి సిరాపు లక్ష్మీనారాయణ
తాడేపల్లిగూడెం ఏరియా యూనియన్ కార్యదర్శి అత్తిలి బాబి, కోశాధికారి కోడే సాయి బాలాజీ, జిల్లా కార్యవర్గ సభ్యులు
నూకల నాగేంద్ర ఉన్నారు.



# బయ్యనగూడెంలో ఉచిత కళ్లజోళ్ళ పంపిణీ

## -ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అక్షర విజేత జీలుగుమిల్లి
కోయ్యలగూడెం మండలం బయ్యనగూడెం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో కంటి చూపు సమస్యతో బాధపడుతున్న పేద ప్రజలకు ఉచిత కళ్లజోళ్ళ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు లబ్ధిదారులకు స్వయంగా కళ్లజోళ్ళను అందజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ముఖ్యంగా కంటి చూపు సమస్యలతో బాధపడే వారికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సహకార సంఘాలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలకు తమ పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో
జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్,
జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ,
సొసైటీ అధ్యక్షులు మద్దు బాల నాగేశ్వరరావు,
మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు,
పారేపల్లి నరేష్,జనసేన గ్రామ అధ్యక్షులు నులకాని



శ్రీను,చిన్నం మహేష్, నరాల శ్రీను, చిన్నంశెట్టి శ్రీను, కారేపల్లి శ్రీను,డాక్టర్ వెంకట్,మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ట్రాక్టర్ నడిపిన ప్రత్తిపాటి..



చిలకలూరిపేట అక్షర విజేత
స్థానిక మున్సిపల్ విభాగం చెత్తసేకరణ నిమిత్తం రూ.11 లక్షలతో కొనుగోలు చేసిన నూతన ట్రాక్టర్ ను, ట్రాలీని ప్రత్తిపాటి ప్రారంభించారు. స్వయంగా నడుపుకుంటూ మున్సిపల్ కార్యాలయం నుంచి స్థానిక క్యాంపు కార్యాలయం వరకు వెళ్లారు. ట్రాక్టర్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వసొమ్ము కదా అనే నిర్లక్ష్యంతో వాహనాలు నిర్వహణను అశ్రద్ధ చేస్తే సిబ్బందిపై చర్యలుంటాయని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, డిఇ అబ్దుల్ రహీమ్, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

శ్రీకాళహస్తి
141 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి, కేక్ కట్ చేసి, కాంగ్రెస్ పార్టీ నందు సుదీర్ఘ కాలం పాటు వివిధ స్థాయిల్లో పనిచేసినటువంటి సీనియర్ నాయకులు పి సి సి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు గారిని ఘనంగా సన్మానం చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ 140 సంవత్సరాల పాటు సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి ఘనమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజల పార్టీ అని భారతదేశాన్ని బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుండి విముక్తి కలిగించి దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువును అందించినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఈనాడు ప్రజలు సుభిక్షంగా ఉన్నారంటే ఆనాడు కాంగ్రెస్ పార్టీ తీసుకున్నటువంటి విప్లవాత్మకమైనటువంటి నిర్ణయాలేనని వాటిలో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు (ఐఐటీ, ఐసర్, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు,), సాంకేతిక విప్లవం(గ్లోబలైజేషన్), ఇస్రో వంటి వాటిని ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని ముందుండే విధంగా నడిపించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అంటే ఉద్యమాల పార్టీ అని, అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, జిల్లాలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన పార్టీకి పూర్వ వైభవం సంతరించుకుంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్టీ కోసం నిత్యం శ్రమిస్తూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి జిల్లా ఎస్ టి సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని వార్లకు దుశాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజిత్, నాగరాజు, అరుణ్, మహేష్,చరణ్, మాస్ తదితరులు పాల్గొన్నారు



# చిలకలూరిపేటలో ఘనంగా షేక్ షెహరీన్ మొదటి జన్మదిన వేడుకలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న మండలనేని చరణ్ తేజ

చిలకలూరిపేట అక్షర విజేత
పట్టణంలోని 26వ వార్డు పరిధిలో షేక్ షెహరీన్ మొదటి జన్మదిన వేడుకలు శనివారం అత్యంత ఉత్సాహంగా మరియు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి యువ నాయకులు మండలనేని చరణ్ తేజ ముఖ్య అతిథిగా విచ్చేసి సందడి చేశారు.వార్డులోని షేక్ షెహరీన్ ఏసీ మెకానిక్ షేక్ బాబు కుమార్తె వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన ఈ వేడుకలో, చరణ్ తేజ స్వయంగా కేక్ కట్ చేయించి షేక్ షెహరీన్ కి జన్మదిన మొదటి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్ షెహరీన్ ఏ సినిమాకానిక్ షేక్ బాబు కుమార్తె నిత్యం ప్రజలతో మమేకమవుతూ, వార్డు అభివృద్ధికి మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ , సుభాని,చందు కిషోర్ , జనసైనికులు , చరణ్ టీం తదితరులు ఉన్నారు.ద

# పేదవాళ్ళకి అధిక చలి కారణంగా దుప్పట్లు పంచిన శ్రీ సత్యసాయి చారిటబుల్ ట్రస్ట్



శ్రీకాళహస్తి
శ్రీకాళహస్తి రూరల్ ప్రాంతంలో వేదాం చిన్నమిట్ట కండ్రిగ ఎస్సీ కాలనీలో నివసిస్తున్న పేదవాళ్లకు మరియు శ్రీకాళహస్తి పట్లలోని బస్టాండ్ ప్రాంతంలో ఉన్న బిక్షగాలకు ప్రస్తుతం అధిక చలి కారణంగా వారికి దుప్పట్లను ఉచితంగా శ్రీ సత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంచారు.అలాగే ముత్యాలమ్మ గుడిలోని శ్రీ సత్య సాయి బాబా అన్నదానం మరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాండురంగయ్య లలితమ్మ దామోదర్ నాయుడు మునికృష్ణయ్య జంగయ్య మిద్దెల రామయ్య సునీల్ రెడ్డి మధు మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

# సరికొండ వెంకటేశ్వరరాజు ని దుస్సాలువతో సత్కరించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అక్షర విజేత
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భట్రాజ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సరికొండ వెంకటేశ్వరరాజు సత్తెనపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు జనవరి 5వ తారీఖున జరుగు తన ప్రమాణ స్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా



పాల్గొనాలని, మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని కలిసి వారికి ఆహ్వానపత్రికను అందచేశారు, అనంతరం నూతనంగా నియమింపబడ్డ సరికొండ వెంకటేశ్వరరాజు ని ప్రత్తిపాటి పుల్లారావు దుస్సాలువతో సత్కరించి అభినందించారు...

# కె.సి .సి క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -2 ప్రారంభించిన ఎమ్మెల్యే..

కావలి
యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో కావలికి గుర్తింపు తీసుకురావాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కావలి పట్టణంలోని ఎస్ ఏ ఏ పి క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న కె.సి .సి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి సందడి చేశారు. నాయకుడిగా మాత్రమే కాకుండా ఒక క్రీడాభిమాని గా మైదానంలోకి దిగడం యువతను మరింత ఉత్సాహపరిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే అవసరం. శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, పోటీ స్ఫూర్తి క్రీడల ద్వారానే వస్తాయి.కావలి క్రీడాకారులు రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ స్థాయిలో నిలవాలంటే నిరంతర కృషి అవసరం” అని సూచించారు. కావలి క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఎస్ ఏ ఏ పి క్రీడా మైదానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ మైదానానికి సంబంధించిన అభివృద్ధి నిధులు త్వరలో మంజూరు కానున్నాయని వెల్లడించారు.క్రీడాకారులు, వాకర్ల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.. ఈ టోర్నమెంట్ నిర్వహించాలంటే ఎంతో కష్టంతో కూడింది టోర్నమెంట్ నీ ముందుంటే నడిపిస్తున్న కె.సి.సి అధ్యక్షులు సిద్ధు యువతకు అవకాశాలు కల్పించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొంటూ ఈ కె.సి .సి క్రికెట్ టోర్నమెంట్‌లో 80 జట్లు పాల్గొంటున్నాయని, 20 రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కె.సి .సి కమిటీ సభ్యులు, క్రీడాభిమానులు, పార్టీ నాయకులు,స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం,

బుచ్చిరెడ్డిపాలెం
నెల్లూరు వాస్తవ్యులు శ్రీమతి పోడ్ల రాజేశ్వరి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి 36 గ్రాములు 770 మిల్లీ గ్రాములు బంగారు లక్ష్మీ డాలర్ హారం ను భక్తి తో సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి , సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి శ్రీ అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి మరియు పాలకమండలి సభ్యులు దాత గోత్రనామములతో శ్రీ మల్లికార్జున స్వామి వారికి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదములు అందజేశారు.



తిరుమూరు అశోక్ రెడ్డి చైర్మన్ మరియు ధర్మకర్త మండల సభ్యులుఅర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

# అంబేడ్కర్, జగజ్జీవన్ రామ్ భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించాలి..

కలెక్టర్ కృతికశుక్ల కు వినతిపత్రం అందించిన ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ.



పల్నాడు జిల్లా అక్షర విజేత
పల్నాడు జిల్లా కేంద్రమైన నర్సరావుపేటలోని కలెక్టరేట్ పరిసర ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మరియు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ భవనాల నిర్మాణానికి ఒక ఎకరం స్థలం కేటాయించాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అడపా మోహన్ మాదిగ జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల కోరారు.ఈ మేరకు ఆయన కలెక్టర్‌కువినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన పల్నాడు జిల్లాలో దళిత, బహుజన బిడ్డల ఆత్మగౌరవ ప్రతీకలుగా,సామాజిక చైతన్యకేంద్రాలుగా ఈ భవనాలు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. నర్సరావుపేట పట్టణంలోని కలెక్టరేట్ సమీపంలోనే ఈ భవనాలనిర్మాణానికి ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం చొరవ చూపి, తక్షణమే స్థల కేటాయింపు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా నలుమూలల నుండి వచ్చే పేద విద్యార్థులకు, సామాజిక కార్యకర్తలకు ఈ భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, త్వరితగతిన నిధులు మంజూరు చేసి భవన నిర్మాణ పనులు ప్రారంభించాలని అడపా మోహన్ మాదిగ కోరారు.